క్లుప్తంగా

జీఓ 17ను రద్దు చేయాలి

కురవి : జీఓ నంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకుడు సయ్యద్ ఖాజా డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మోద్గులగూడెంలో సంఘం సమావేశం కందిపాటి ఉమేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ మోహన్, రాజేందర్, మహేష్‌గౌడ్, ఎల్లయ్య, గురువయ్య, వెంకన్న పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట ధర్నా

మహబూబాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు చేస్తామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న హెచ్చరించారు. ఆపార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

బయ్యారం : ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, సీతారాం, శ్రీనివాస్, సతీష్, రాజశేఖర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి జైలు

మరిపెడ : వివిధ కేసులలో కోర్టు వాయిదాలకు హాజరు కానీ ముగ్గురు నిందితులు జైలుకు వెళ్లారని ఎస్సై తహేర్‌బాబా తెలిపారు. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన మాచర్ల లింగయ్య, మరిపెడ మండలం ఎల్లంపేటకు చెందిన కోటపటి ఉపేందర్, సోమ్లతండాకు చెందిన భూక్య సురేష్ కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో వారికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కాగా తొర్రూర్ సివిల్ జడ్జీ మట్ట సరిత ఎదుట హాజరు పరిచారు. అనంతరం వీరికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజల గొంతును వినిపిస్తా..




బయ్యారం : ప్రతిపక్షంలో ఉండి ప్రజల గొంతును వినిపిస్తానని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు అన్నారు. గురువారం బయ్యారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్న వయసులోనే తనను జెడ్పీటీసీగా ఎన్నుకున్న బయ్యారం మండల ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్‌గా మండల అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్, ఐలయ్య, శ్రీను, జగన్, దేవూజి, సంపత్, లక్ష్మణ్, వీరబాబు, యాకన్న, ఉదయ్, సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థికసాయం

నర్సింహులపేట : మండలంలోని పడమటిగూడెనికి చెందిన పేద వృద్ధులు బాధ వెంకన్న, లచ్చమ్మకు రూ.35 వేల ఆర్థికసాయాన్ని గ్రామస్తులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వృద్ధులిద్దరికి కిడ్నీలు ఫెయిల్ కావడంతో వారికి డయాలసిస్ పొందుతున్నారు. కాగా డయాలసిస్‌కు డబ్బులు లేకపోవడంతో పాటు ఇంట్లో తినడానికి సరుకులు లేక దీనస్థితిలో దంపతులు బాధపడుతున్నారు.

కేసముద్రం : మండలంలోని అర్పనపల్లికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కల్వగురి రవి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయం నుంచి బాధిత కుటుంబానికి రూ.20 వేలను ఏపీఓ ప్రదీప్, జీపీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అందజేశారు.

లయన్స్ క్లబ్ చేయూత



పెద్దవంగర : మండల కేంద్రానికి చెందిన రాంపాక రాజుకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూ.11వేల నగదును అందించి ఉదారతను చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులు ఎక్కువగా కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలించిన లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏదునూరి శ్రీనివాస్, రేణుక, సభ్యులు జలగం సతీష్, అనపురం రవి, ఎర్ర వెంకన్న, మల్లికార్జున్, ఎడవెల్లి మంజుల స్పందించి గరువారం రూ.11వేల నగదును రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు.

కూలిన ఇంటి గోడలు

కురవి/మరిపెడ రూరల్ : కురవి మండల కేంద్రంలోని బ్రహ్మంగారీ వీధిలో దూదికట్ల వీరభద్రాచారి ఇంటి ప్రహరీతో పాటు మరిపెడ రూరల్ మండలంలోని అజ్మీరతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అనకట్టతండాకు చెందిన భూక్య పాచ్చ రేకుల ఇంటి మట్టి గోడలు గురువారం కూలిపోయాయి. పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.



బయ్యారం: ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు



కురవి: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



దోర్నకల్: ధర్నా నిర్వహిస్తున్న జీపీ కార్మికులు

సమస్యలు పరిష్కరించాలి

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం ఆందోళన నిర్వహించారు. ఆయా ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ఒక్కరోజు దీక్ష చేపట్టి కార్మికులకు ప్రతి నెల వేతనాలు అందజేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గూడూరు: సమ్మెలో పాల్గొని నినాదాలు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



దంతాలపల్లి: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



నెల్లికుదురు: వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



కేసముద్రం: దీక్ష చేస్తున్న జీపీ కార్మికులు

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

నెహ్రూసెంటర్ : విద్యుత్ ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సీఈ ఆపరేషన్స్ కె.కిషన్ సూచించారు. విద్యుత్‌శాఖ జిల్లా సర్కిల్ రివ్యూ సమావేశం జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్‌ఈ జె.నరేష్, డీఈలు విజయ్, మధుసూదన్, ఎస్ఏఓ సంతోష్, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, ఏఓలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఈ కిషన్

పాఠశాలలో ‘తీజ్’ వేడుకలు



కేసముద్రం : మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్‌లో గురువారం తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమ బుట్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఆటపాటలతో అలరించారు. అనంతరం గ్రామశివారులోని చెరువులో తీజ్ బుట్టలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బండారు నరేందర్, ఏకాంబ్రం, సదానందం, సత్యనారాయణ, నాగేందర్, శ్రీనివాస్, బిక్షపతి, కొప్పుల శంకర్, పార్వతి, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సందల్

కేసముద్రం : మండల కేంద్రంలోని జమలాపురంలో సద్గురు హజ్రత్ ఖాజా హసన్ నవాజ్ చిష్తి సందల్ షరీఫ్(గంధం పండుగ) వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం దర్గా పీఠాధిపతి ఖాజా నసీరుద్దిన్ చిష్తి చే సలాం పా తిహ, దువా కార్యక్రమాలను నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

విద్యాశాఖకు నోటీసు

మహబూబాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని విద్యార్థులు ఆ పాఠశాలకు రానియొద్దని మున్సిపల్ అధికారులు జిల్లా శాఖ కార్యాలయంలో గురువారం నోటీసులు అందజేశారు. పాఠశాల భవనం ఇప్పటికే పై పెచ్చులు ఉండుతున్నాయని, వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు పై నుంచి నీరు కురుస్తుందని, విద్యార్థులకు జరగరానిది ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

దంతాలపల్లి : జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు అదే పాఠశాలలో పని చేసే హిందీ ఉపాధ్యాయుడు పరంకుశ చారి గురువారం రూ.10వేల విలువ చేసే క్రీడా సామగ్రి అందజేశారు.

తల్లిపాల వారోత్సవాలు

తొర్రూరు రూరల్ : మండలంలోని అమర్‌సింగ్ తండాలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు తాగించాలన్నారు. కమలాదేవి, భారతి, విజయ, జ్యోతి, స్వరూప పాల్గొన్నారు.

మైక్ సెట్ అపహరణ

కేసముద్రం : మండలంలోని బోడమంచ్యా తండా జీపీలోని దుర్గమ్మ ఆలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మైక్‌సెట్‌ను అపహరించారు. ఈఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై మురళీధర్‌రాజు గురువారం తెలిపారు.

న్యూడెమొక్రసీలో చేరికలు

నెహ్రూసెంటర్ : సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్‌కె బాబన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, గురువారం న్యూడెమొక్రసీ పెద్ద చంద్రన్న వర్గంలో చేరారు.

వానరానికి అంత్యక్రియలు

కేసముద్రం : విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వానరానికి మండలంలోని భుక్యా రాంతండా వాసులు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. విద్యుత్‌తీగలు తగిలి ఓ వానరం మృతిచెందగా, తండా వాసులు పసుపు, కుంకుమతో పాటు, పూలు చల్లి, ఆ తర్వాత జోలెకట్టి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ఊరి చివర ఖననం చేశారు.

బాధ్యతల స్వీకరణ

గంగారం : మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఏ పీఈగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ కొమ్మాలుకు స్పోర్ట్స్ ఆఫీసర్‌గా గురువారం బాధ్యతలు అప్పగించారు.

ఉచిత వైద్యశిబిరం

గార్ల : మండలంలోని పెద్దకిష్టాపురంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మాజీ ఎంపీపీ కృష్ణతారాబాయి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగావత్ రాంసింగ్ సహకారంతో ములకనూరు పీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ.50,000 విలువైన మందులు పంపిణీ చేశారు.

శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలివ్వాలి

మరిపెడ : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలివ్వాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మరిపెడలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ ప్రాథమిక చికిత్సనందిస్తున్న వారికి గౌరవ వేతనం కూడ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

దంతాలపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో చేవెళ్లలో చేసిన ప్రతిపాదన ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మహంకాళి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

నివాళి

గార్ల : సీపీఎం మండల నాయకురాలు అలువాల సుభద్రమ్మ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం గార్లలో సుభద్రమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్: షాద్‌నగర్ పరిధిలో దళిత మహిళపై దొంగతనం అభియోగం మోపి ఆమె పట్ల విచక్షణా రహితంగా వ్యవహరించిన డీఐ రామిరెడ్డిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోకు వినతి పత్రం అందజేశారు.


ఇళ్లల్లోకి చేరిన వరద నీరు

తొర్రూరు రూరల్ : ఇటీవల రోడ్డు నిర్మాణం చేయగా, ఇరువైపులా సైడ్ కాల్వలు లేకపోవడంతో మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని మడిపల్లి గ్రామంలో వరద నీరంతా ఇళ్లలోకి వస్తుంది. దీంతో ఇళ్లల్లోని నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి పాడైపోతుందని, ఇంటి నుంచి బయటకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాసేవలో అందరు భాగస్వాములు కావాలి

తొర్రూరు: ప్రజాసేవలో అందరు భాగస్వాములు కావాలని నియోజకవర్గ నాయకుడు అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నాయకుడు తూనం శ్రావణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.

పొంగిపొర్లుతున్న పాలేరు వాగు



పాలేరు వాగు ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు

మరిపెడ రూరల్ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని తానంచర్ల శివారు పాలేరు పొంగి పొర్లుతుంది. దీంతో లోలెవల్ వంతెపై నుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాల నుంచి ప్రజల రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. దీంతో తానంచర్ల నుంచి వాల్యతండా, కోట్యతండా, మామిండ్లమడవ గ్రామాలకు రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి.

మత్తడి పోస్తున్న నేరెడ పెద్ద చెరువు

కురవి : మండలంలోని నేరెడ పెద్ద చెరువు గురువారం మత్తడి పోసింది. కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నేరడలోని పెద్ద చెరువులోకి వరద ప్రవాహం పెరగడంతో అలుగుపోసింది.

పిల్లల భవిష్యత్‌తో చెలగాటం

నెల్లికుదురు : ప్రాథమిక పాఠశాలలో 60మంది విద్యార్థులు చదువుతుండగా వారి భవిష్యత్‌తో విద్యాశాఖ చెలగాటమాడుకుంటుందని మండలంలోని జామతండా వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. తండాలోని ప్రాథమిక పాఠశాల (ఏకోపాధ్యాయ పాఠశాల)లో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడిని పిల్లలకు పాఠాలు బోధించకుండా అవగాహన కార్యక్రమాలకు వినియోగించు కుంటున్నారని ప్రశ్నించారు. జామతండా పాఠశాలలో డిప్యూటేషన్ కూడా ఇవ్వకుండా పిల్లలను గాలికి వదిలేసి ఇక్కడి ఉపాధ్యాయుడిని ట్రెయినింగ్ క్లాసులకు వినియోగించుకోవడం ఏంటని తండావాసులు విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఎంఈఓ గుగులోత్ రామును వివరణ కోరగా జామతండా పాఠశాల ఉపాధ్యాయుడిని శిక్షణ తరగతులకు విద్యాశాఖ వినియోగించుకోవడం నిజమేనని, ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ఇచ్చామన్నారు. డీఈఓ నుంచి ఆర్డర్ అందగానే వారిని విధుల్లో చేరేందుకు చర్యలు తీసుకుంటామని ఏఎంఈఓ తెలిపారు.

బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన



గార్ల: నాట్లు వేసి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు



కురవి బస్టాండ్ ఆవరణలో..

గార్ల : మండలంలోని గోపాలపురం గ్రామంలో బురదగా మారిన రోడ్డుపై గురువారం స్థానికులు వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో సీసీ రోడ్డు వేస్తామని శంకుస్థాపన చేసి వెళ్లారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్తులు సీహెచ్ గణేష్, రాంబాబు, కొండల్‌రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో నాటు వేసి నిరసన

కురవి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం నాటువేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ స్పందించి తన నిధులు వెచ్చించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళీ, నాయకులు మహేష్, ఉజ్వల్, రాజేశ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంతో ముప్పు

డోర్నకల్ : ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో భవిష్యత్ తరాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తహసీల్దార్ కృష్ణవేణి తెలిపారు. మండలంలోని గొల్లచర్ల క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో ఎదురయ్యే ఇబ్బందులపై నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఎం మేనేజర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

గంగారం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై రవికుమార్ అన్నారు. మండలంలోని తిరుమలగండి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకమ్మగుంపు గ్రామస్తులు విషజ్వరాలతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న ఎస్సై తన సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. దారి వెంట ఉన్న పశువుల కొట్టం బురద పేరుకొని నీరు నిలిచి ఉండడంతో వెంటనే బురదను, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం మొరం పోయించారు.జీపీ సిబ్బందితో బ్లీచింగ్‌తో పౌడర్ చల్లించారు. వైద్య సిబ్బంది సహకారంతో డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు.



మొరం పోయిస్తున్న ఎస్సై తదితరులు

కారు ఢీ.. వృద్ధుడి మృతి



బిక్కు మృతదేహం

మరిపెడ రూరల్ : కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని స్టేజితండా సమీపంలో ఖమ్మం-వరంగల్ హైవేపై గురువారం రాత్రి జరిగింది. మండలంలోని నీలుకుర్తి గ్రామశివారు భజన తండాకు చెందిన బానోత్ బిక్కు (65) స్టేజితండా సమీపంలోని బీఆర్ దాబాలో మద్యం తాగేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో ఖమ్మం నుంచి వరంగల్ వైపునకు వేగంగా వెళ్తున్న కారు బిక్కును ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

మరిపెడ రూరల్: మండలంలోని రూప్‌సింగ్‌తండా కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు కృషి చేసిన కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌ను అదే గ్రామానికి చెందిన యువకులు గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. మారుమూల గిరిజనతండాను నూతన గ్రామ పంచాయతీగా చేయడం అభినందనీయమన్నారు. అందుకు సహకరించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు దస్రునాయక్, ఓయూ జేఏసీ కన్వీనర్ రవీందర్‌నాయక్, లైవ్ మండల కోర్డినేటర్ గుగులోత్ దేవేందర్, రాజునాయక్, లక్పతి, వినోద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



దంతాలపల్లి: మాట్లాడుతున్న వీరన్న



మహబూబాబాద్ అర్బన్ : మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి



కురవిలో ఫీవర్ సర్వే చేస్తున్న అధికారులు

తొర్రూరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కోరారు. పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫీవర్ సర్వేను స్థానిక ప్రాథమిక పాఠశాలలో మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్‌తో కలసి గురువారం నిర్వహించారు. వైద్యాధికారులు ప్రియాంక, ఏఈ రంజిత్, కౌన్సిలర్స్ ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, భూసాని రాము, తూనం రోజా, తూర్పాటి సంగీత, తూర్పాటి యమున, ధారావత్ సునిత, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి, కర్నె నాగజ్యోతి, గుగులోతు శంకర, కొలుపుల శంకర్, బిజ్జాల మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎంయూపీఎస్ మోడల్ పాఠశాలలో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా అవగాహన నిర్వహించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పెద్దవంగర : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని పల్లె దవాఖాన వైద్యులు మహిపాల్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల నోడల్ అధికారి బుదారపు శ్రీనివాస్, ఏఎన్‌ఎం హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మరిపెడ రూరల్ : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అబ్బాయిపాలెంలోని అంతర్గత వీధులను శుభ్రం చేశారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

దంతాలపల్లి : విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి వీరన్న అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మండలంలో పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాషా, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

డోర్నకల్ : స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా గురువారం గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీగురుకుల బాలికల పాఠశాలతో పాటు చాప్లతండా, ఉయ్యాలవాడ తదితర గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

మాకుల తండాలో..

మరిపెడ : మాకులతండాలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ రవికుమార్ తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్లు కృష్ణ, సుదర్శన్, ఏఎన్‌ఎం సరళ, శ్రీదేవి, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

నర్సింహులపేట : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ కిన్నెర యాకయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది అన్వేష్, ప్రసన్న, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీఏ ఐకేపీ ఏపీఎం తిలక్‌కుమార్ గౌడ్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం నాలుగో రోజు గురువారం మహబూబాబాద్ మండలంలోని దర్గా తండా గ్రామంలో స్థానికులతో ఆయన మాట్లాడారు.

బ్రాహ్మణపల్లి పాఠశాలలో..

మహబూబాబాద్ మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ఈదులపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పూజారి వీరయ్య, ధరావత్ భద్రు మొక్కలు నాటారు.

పరిశుభ్రతతో ఆరోగ్యానికి రక్ష

గూడూరు : మండలంలోని అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం అయోధ్యపురం, శివారు వంపుతండాలో వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం లో భాగంగా ఆస్పత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ యమున, ఉప కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నెల్లికుదురు : స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎంపీడీఓ బాలరాజు తెలిపారు. ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ పద్మ, రాజేష్, శ్రావణ్ పాల్గొన్నారు.


మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

దంతాలపల్లి : మొక్కలు నాటి.. పర్యావరణాన్ని రక్షిద్దామని తొర్రూరు రేంజ్ అటవీ క్షేత్రస్థాయి అధికారి రేణుక అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

జ్వర పీడితులకు వైద్యం అందించాలి

కురవి : ఇంటింటికి వెళ్లి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి సకాలంలో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారి నర్సింహస్వామి సూచించారు. గురువారం మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులు, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ఫీవర్ సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగారు.

కరపత్రాల ఆవిష్కరణ



నెహ్రూసెంటర్ : గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 18న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సదస్సు కరపత్రాలను గురువారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా, మండల, పట్టణ, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ నందులాల్, బాధవత్ రాంబాబు, మాలోత్ సురేష్, జర్పుల బాలు, భూక్య స్రవంతి, నరేందవర్, బోడ సుమన్, ధరావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.